కరీంనగర్ సూర్య
www.suryaa.com
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 12 మార్చి 2024 10పేజీలు



# రైతురాజ్యం తెస్తామన్నారు...
# ఇప్పుడు రైతులను కన్నీరు పెట్టిస్తున్నారు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- కరీంనగర్ కదనభేరికి ప్రజలు కదలిరావాలి
- పార్లమెంట్‌లో మళ్లీ గొంతు వినపడాలి
- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కాంగ్రెస్ వస్తే రైతురాజ్యం వస్తోంది...రైతులను కడుపులో పెట్టుకుంటాము రైతుభరోసా ద్వారా 15వేలు ఇస్తాం...రైతు రుణమాఫీ 2లక్షలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కన్నీరు పెట్టిస్తోందని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు కావస్తున్నా మేడిగడ్డ దగ్గర మూడు పిల్లర్లు కుంగితే ఇప్పటి వరకు మరమ్మతులు చేయలేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పై కుట్రతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన పిల్లర్ల దగ్గర కాఫర్ డ్యాం కట్టి సాగునీటి ప్రాజెక్టులోకి నీళ్లు ఎత్తిపోసేవాళ్ళమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏది అవసరం అనేది ఆలోచన చేయాలని..కానీ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పని చేయడం లేదన్నారు.ఈ యాసంగి సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీళ్లు లేక చెరువులు, కుంటల్లోకి నీళ్లు విడుదల చేయకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బావులు, (మిగతా 2లో)

## రైతులు దిగాలు పడకండి...
# సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటాం

- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

సూర్య, సెంటినరీ కాలనీ



(వివరాలు 2లో)

## ప్రజా దర్బార్, ప్రజావాణి ఫిర్యాదుల
# పరిష్కారంపై దృష్టి పెట్టండి

- ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

వివిధ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రజాదర్బార్‌తో పాటు ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను (మిగతా 2లో)





# కరీంనగర్ కథనభేరిని విజయవంతం చేయండి

**- గ్రామాల్లో కేసీఆర్ పట్ల సానుభూతి - మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు**

**సూర్య, హుజురాబాద్**

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా అనుసరించే వ్యూహంపై చర్చించేందుకు ఈనెల 12న ఏర్పాటు చేసిన కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీ ప్రాంగణంలో కథనభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, హుజురాబాద్ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జీ నారదాసు లక్ష్మణరావు అన్నారు. సోమవారం హుజురాబాద్ ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ 2014 నుంచి నేటి ఎన్నికల వరకు ప్రతి ఎన్నికల ముందు మొట్టమొదటి ఎన్నికల సభను కరీంనగర్ నుంచి ప్రారంభించడం పార్టీ అధినేత కేసిఆర్ కు సెంటిమెంట్ అని అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కథనభేరి బహిరంగ సభలో మాజీ సీఎం కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల వ్యూహాన్ని ప్రకటిస్తారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం నుంచి 25 వేలకు పైగా మందిని తరలించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు ఎంతో ఉత్సాహంగా కేసిఆర్ సందేశాన్ని వినేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.

**బండి ఇంటికి..... వినోద్ ఢిల్లీకి**

కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలిచిన బండి సంజయ్ నియోజకవర్గానికి నిధులు తేలేదని, తన రాజకీయ పబ్బం గడుపుకున్నాడు తప్ప అభివృద్ధి పట్టించుకోలేదని తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి



సంజయ్ ఐదేళ్లలో ఏ ఒక్కనాడు పార్లమెంటు ప్రజల సాధక బాధకాల గురించి గానీ తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కుల గురించి గానీ మాట్లాడలేదని అన్నారు. ప్రజలు ప్రశ్నించే గొంతు కావాలని ఎదురు చూస్తున్నారని, ఆ ప్రశ్నించే గొంతు వినోద్ కుమార్ అని దానికి గత ఎంపీగా సాధించిన విజయాలే కారణమన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీకి వేలాది కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని, తెలంగాణ హక్కుల గురించి, నిధుల గురించి గత పార్లమెంటు సభ్యుడిగా బోయినపల్లి వినోద్ కుమార్ పార్లమెంటులో ఎన్నోసార్లు ప్రశ్నించి కావాల్సిన నిధులను సాధించడం జరిగిందన్నారు. దేశంలోనే ఎంతో గొప్పనైన కాళేశ్వరం ప్రాజెక్టుకు కనీసం జాతీయ హోదా ఇవ్వకపోగా వరదల తాకిడికి రెండు మూడు పిల్లర్లు కృంగిపోతే మూడు నెలలుగా రిపేరు చేయకుండా ప్రజలను తప్పుదారి పట్టించి లబ్ధి పొందాలనే దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వేసిన ఉద్యోగాలకు అదనంగా కొన్ని కలిపి పాత నోటిఫికేషన్లు రద్దుచేసి కొత్తగా వేసి తామే 20 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లుగా ప్రచారం చేసుకుంటూ లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ తాపత్రేయ పడుతుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల, రైతుల సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. అందుకే ఈసారి జరగబోయే ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు ఎంపి గా ఉండాలనే ఆకాంక్షతో బండిని ఇంటికి పంపి వినోద్ ను పార్లమెంటుకు పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వినోద్ కుమార్ కు రెండు లక్షల మెజార్టీతో ఎంపీగా విజయం సాధించేందుకు ప్రజలు ఎంతో ఆతృతగా ఉన్నారని అన్నారు.

**గ్రామాల్లో కేసిఆర్ పట్ల సానుభూతి పెరిగింది....**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చేసిన మోసపు వాగ్దానాల వల్ల కాంగ్రెస్ పార్టీ గెలిచిందని కానీ మూడు నెలలకే ఆ పార్టీపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లి మాజీ సీఎం కేసీఆర్ పై సానుభూతి పెరిగిందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. మార్పు పేరుతో ప్రజలు కాంగ్రెస్ కు అధికారమిస్తే మూడు నెలల్లోనే ప్రజలను అనేక మార్పులకు గురి చేస్తున్నారని, అందులో కరెంటు లేక ప్రజలను, రైతులను ఇబ్బంది పెట్టడం, పెరిగిన ధరలతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేయడం. ఇదేనా మార్పు అంటే అని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో ఎంపీ బండి ప్రజల సమస్యలను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆరోపించారు. తెలంగాణ గురించి, పార్లమెంటు పరిధిలోని సమస్యల గురించి పార్లమెంటులో మాట్లాడేందుకు ముందుకు రాని బండిని ఈ ఎన్నికల్లో ఇంటికి సాగనంపడం ఉత్తమం అని అన్నారు. ప్రశ్నించే గొంతు అయినా వినోద్ కుమార్ ను ఎలాగైనా గెలిపించి, 100 శాతం పార్లమెంటుకు పంపాలని ప్రజలు డిసైడ్ అయ్యారని, ఒక హుజురాబాద్ నియోజకవర్గం నుంచే లక్ష మెజార్టీతో పార్లమెంటుకు పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు తదితరులు ఉన్నారు.

## జమ్మికుంట లో పత్తి ధర 7650

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు సోమవారం 53 వాహనాలలో 622 విడిపత్తిని విక్రయించడానికి రైతులు తీసుకువచ్చారు నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన వ్యాపారులు గరిష్టధార 7650 కనిష్ట ధర 6800 మోడల్ ధర 7550 రూపాయలతో కొను గోలు చేశారు సంచుల్లో పత్తికి గరిష్ట ధర 6800 కనిష్టధర 6000 మోడల్ ధర 6500 రూపాయలతో కొనుగోలు చేశారు.



## మున్నూరు కాపు మహిళ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మన మున్నూరు కాపు మహిళ ఉద్యోగ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం హైదరాబాదులో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ సతీష్ పటేల్ ఆధ్వర్యంలో జిల్లా నుండి మహిళా ఉద్యోగులు పతెం వసంత పటేల్, శ్వేతా పటేల్ ,వనిత పటేల్, అనిత పటేల్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మామిడి రమేష్ పటేల్ , గాజె నాగులు పటేల్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేయబడింది. సన్మాన గ్రహీతలకు జిల్లా అధ్యక్షులు వీర బుచ్చయ్య పటేల్ శుభాకాంక్షలు తెలియజేసినారు.

## నూతన నియామకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మహ మ్మద్ రజువుద్దీన్ ని నియమిం చడం జరిగింది. సోమవారం నగరం లోని 54 డివిజన్ నూతన కార్యాలయంలో నియామక పత్రాలను జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ తాజోద్దీన్, నగర అధ్యక్షులు సయ్యద్ అఖిల్ ఇవ్వడం జరిగింది. ఈ సంధర్భంగా తన నియామకానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన నియామకం

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీనీ సోమవారం ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షునిగా నాగపూరి శంకర్ ,ఉపాధ్యక్షుడిగా దొమ్మటి మల్లయ్య ,ప్రధాన కార్యదర్శిగా బండి రాజయ్య, జనరల్ సెక్రెటరీగా కొంకటి అశోక్ , సలహాదారునిగా కొరివి కొమురయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా సంపంగి కుమార్, మనూరు వెంకటయ్య, బోయిన కనకయ్య, నాలపట్ల నరసయ్య, కొరివి బాలయ్య , కొరివి రామస్వామి గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

## అనుచిత వ్యాఖ్యలు చేసినవారిపై ఆలయం ఎదుట అర్చాకుల నిరసన

**సూర్య, చొప్పదండి**

చోప్పదండి శివకేశవ స్వామి ఆలయ పరంపర అనువంశిక అర్చాకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కోందరి తీరుపై అర్చాకులు వారి కుటుంబ సభ్యులు శివ కేశవ ఆలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.అనుచిత వ్యాఖ్యలు చేసిన వారికి హరిహరులు తగిన బుద్దిని ప్రసాదించాలని శివకేశవులకు అభిషేకం చేసి స్వామి వార్లకు వినతిపత్రం అందజేశారు. అర్చాక నింద భగవత్ నిందకంటే ప్రమాదకరమని వైదిక ధర్మం చేపుతుందని ధర్మమార్గంలో అర్చాకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. పదోకోండు వందళ ఏళ్ళుగా చోప్పదండి శివకేశావాలయంలో జనగామ, సింహాచలం వంశస్థులు ఆలయ అర్చాన పరంపరంగా చేస్తున్నారని తెలిపారు. శివారాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సమయంలో ఆలయ జాతర ఉత్సవాలు నిర్వహణ కమిటి అభివృద్ధి కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. అందులోని కోంత మంది అర్చాకులు దోంగలని ఓకరు వ్యాఖ్యానించారని, ఎవరు కూడా దానిని ఖండించలేదన్నారు.ఆలయ అనువంశీక అర్చాకులు వందల ఏళ్ళనుండీ స్వామి వారి సేవలో తరిస్తున్నారని నిందచేసిన వారు భగవత్ సన్నదిలో బహిరంగ క్షమాపణ చేప్పాలని అనువంశిక అర్చాకులు డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమానికి చొప్పదండి బ్రాహ్మణ అర్చాక సంఘం తోపాటు ఆలయ ముదిరాజ్ పల్లకి సేవ కమిటీ.నాయిబ్రాహ్మణ రజక సేవకమిటిలు మద్దతు పలికాయి.ఈ విషయంలో న్యాయపరంగా పోరాటం చేయాటానికి వేనుకాడబోమని..రేండు రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని అర్చాకులు తేలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకులు జనగామ సత్యనారాయణ, కేశావాలయం అర్చకులు సింహాచలం ప్రభాకరచార్యులు, జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు నాగరాజు, సంపత్, జనగామ రాఘవులు, సింహాచలం మురళి, సింహాచలం జగన్,సింహాచలం హరిణ్,సింహాచలం రాము, సింహాచలం కన్నయ్య,బలిజ మల్లికార్జున్ అర్చాక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కాలేజీలోకి చొచ్చుకొచ్చిన డీసీఎం వ్యాన్

**సూర్య, హుజురాబాద్**



వరంగల్ – కరీంనగర్ రాష్ట్ర రహదారిపై సోమవారం పట్టపగలు వేగంగా వస్తున్న డీసీఎం వ్యాన్ హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంపౌండ్ ను ఢీకొని లోపలికి చూచుకొని వచ్చింది. వివరాల్లోకి వెళితే... విజయవాడకు చెందిన డీసీఎం వ్యాన్ గుజరాత్ నుండి ఆంధ్రకు దానిమ్మ పండ్ల లోడుతో వెళ్తుంది. కాగా హుజురాబాద్ పట్టణంలోకి రోడ్డుపై ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద డీసీఎం వ్యాన్ డ్రైవర్ కు నిద్ర రావడంతో కాలేజీ గేటు గోడలు ఢీకొని లోపలికి వెళ్ళింది. ఈ సంఘటనలో డ్రైవర్ కృష్ణకు, క్లీనర్ శివకు స్వల్ప గాయాలు అయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మూలమలుపు వద్ద ఉన్న ఈ ప్రాంతం వేగంగా వస్తున్న వాహనాలు కాలేజీ గేటును, గోడలను అదుపుతప్పి ఢీకొంటున్నాయి. ఇలాంటి సంఘటనలు జరగడం ఇది మూడవసారి. ప్రతిసారి ప్రాణ నష్టం జరగక పోవడం అదృష్టం. కానీ ఆస్తి నష్టం జరుగుతుంది. ఈ ప్రాంతంలో రోడ్డు సక్రమంగా లేకపోవడమే ప్రమాదాలకు కారణమని పలువురు అంటున్నారు.

## కార్మికుల వేతనాల కోసం ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన

**సూర్య, హుజురాబాద్**



పంచాయతీ కార్మికుల వేతనాలు గత కొన్ని నెలలుగా రావడంలేదని ఆరోపిస్తూ సోమవారం హుజురాబాద్ ఎమ్మెల్యే ఇంటి ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ కొన్ని నెలలుగా జీతాలు రాకపోవడంతో కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయని అన్నారు. వేతనాలు సక్రమంగా రాకపోవడంతో కార్మికుల జీవన పరిస్థితులు తీవ్ర దుర్భరంగా మారాయని అన్నారు. కార్మికుల దీన పరిస్థితి గురించి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని వారు కోరారు. నెలవారీగా వేతనాలు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ నాయకులు కదిరి రమేష్, జీపి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి రామపతిరావు, కోశాధికారి ఎండిగా రవీందర్ రావు, అశోక్, మహంకాళి కొమురయ్య, ఆసాల సారయ్య, గంధసిరి సంపత్, కంటే సదయ్య,కిషన్ రావు, కొమరయ్య, లక్ష్మి, స్వరూప పాల్గొన్నారు.

## కమిషనర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

**సూర్య, హుజురాబాద్**

కరీంనగర్ నుండి హుజురాబాద్ కు వస్తున్న సందర్భంగా సోమవారం కొత్తగట్టు వద్ద హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కారు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకు వెళ్ళింది. హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య కరీంనగర్ లో మీటింగ్ పూర్తి చేసుకుని హుజురాబాద్ కు వస్తుండగా కారు నడుపుతున్న డ్రైవర్ కు ఒక్కసారిగా కళ్లకు చీకట్లు రావడంతో కారు అదుపుతప్పి పక్కనున్న పొలాల్లోకి దూసుకొని వెళ్ళింది. కాగా ఈ సంఘటనలో కమిషనర్ కు స్వల్ప గాయాలు కాగా కారు కింది భాగం దెబ్బతింది.



# సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులను విస్మరించేవారు శిక్షార్హులే

**- కోరుట్ల ఆర్డీవో ఎన్.ఆనంద్ కుమార్**



**సూర్య- కోరుట్ల**

సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని , వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని కోరుట్ల ఆర్డీవో ఎన్.ఆనంద్ కుమార్ అన్నారు.సోమవారం ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల ఆర్డీవో గా ఎన్.ఆనంద్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పుష్పగుచ్ఛం లు అందించి,సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ,సీనియర్ సిటీజేన్స్ 2024 డైరీ,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ పిలుపు పత్రికలను అందజేశారు.ఈ సంద ర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధులకు రాష్ట్ర,జిల్లాల వ్యాప్తంగా సేవలు అందిస్తున్న రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ను,కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అధ్యక్ష, కార్యదర్శులు,క ౌన్సెలింగ్ అధికారులు పబ్బా శివానందం,గంటేది రాజ్ మోహన్ , కోశాధికారి లక్ష్మినారాయణ లను అభినందించారు. వయోవృద్ధుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని ,వారిని నిరాదరిస్తున్న, వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చున్నారు.వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు. .అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆదర్శ ప్రజా ఆర్డీవో గా ప్రజల మన్ననలు పొందిన ఎన్.ఆనంద్ కుమార్ కోరుట్ల ఆర్డీవో గా రావడంతో కోరుట్ల డివిజన్ ప్రజలకు చాలా మేలు జరుగుతుందని కొనియాడారు. మెట్ పల్లి డివిజన్ లో సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు పబ్బా శివానందం,రాజ్ మోహన్ ల ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతిని ధులు వయో ధికులకు సేవలు అందిస్తున్నారని, ఎవరైనా వయోవృద్ధ తల్లిదండ్రులు తమ సమస్యల పరి ష్కారం కోసం వారు తోడ్పాటు నిస్తారని, గతంలో కోరుట్ల డివిజన్ లో పరిష్కారం అయిన కేసులను వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజ న్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ,ఉపాధ్యక్షుడు పి.సి.హ న్మంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, ఉపాద ్యక్షులు సైఫోద్దీన్,లక్ష్మీ నారాయణ, కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.






## బిజెపిలో చేరిన మహిళలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని 14 ,15వ వార్డుకు చెందిన 50 మంది మహిళలు చింత జ్యోతి ఆధ్వర్యంలో సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు రంగు గోపాల్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, ఉపాధ్యక్షులు గదాస్ రాజేందర్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ముద్దం రాము,గంగారెడ్డి, సుద్దాల విజయ్ పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

**- ఆదనపు కలెక్టర్ పి.రాంబాబు.**

**సూర్య జగిత్యాల టౌన్**



వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని జగిత్యాల అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.రాం బాబు అన్నారు. సోమవారం అదనపు కలె క్టర్ ఛాంబర్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు జిల్లా ఆదనపు కలెక్టర్ కు పుష్పగుచ్ఛం లు అందించి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ,సీనియర్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ పిలుపు పత్రిక లను అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్ధులకు రాష్ట్ర,జిల్లాల వ్యాప్తంగా సేవలు అందిస్తున్న రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ను, సంఘ ప్రతినిధులను అభినందించారు. వయోవృద్ధు లైన తల్లిదండ్రులను నిరాదరిస్తున్న ,వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు. .అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదర్శ ప్రజా అదనపు కలెక్టర్ గా ప్రజల మన్ననలు పొందిన పి.రాం బాబు జగిత్యాల జిల్లా ఆదనపు కలెక్టర్ గా రావడంతో జగిత్యాల జిల్లాలో ప్రజలకు చాలా మేలు జరుగుతుందని కొనియాడారు. జగిత్యాల జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో ఆర్డీవోలు పరిష్కారం చేసిన వయోధికుల కేసుల పరిష్కారం లో రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లా నెంబర్ వన్ గా నిలిచిందని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,బొల్లం విజయ్,,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పట్టణ అధ్యక్షుడు పి.సతీష్ రాజ్, వి.ప్రకాశ్ రావు, ఎం.డి.యాకూబ్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా ,డివిజన్,మండల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షునికి ఘన సన్మానం

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కరస్పాండెంట్ తుమ్మనాపెల్లి సత్యనారాయణ ట్రస్మా రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు స్థానిక అక్షర హై స్కూల్లో కోరుట్ల ట్రస్మా సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకముందు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా జగిత్యాల జిల్లా ట్రాస్మా కోశాధికారిగా పట్టణ ట్రస్మా అధ్యక్షునిగా పని చేశానని ఈ అనుభవంతో రాష్ట్ర ట్రస్మా ఉపాధ్యక్షునిగా ఎన్నుకోవడం సంతోష దాయాకమని దీనికి సహకరించిన నా తోటి కరస్పాండెంట్ మిత్రులకు కృతజ్ఞతలు తెలుపు తున్నానని అన్నారు. పదవులు శాశ్వతం కాదని కానీ వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని నాకు ఇచ్చిన ఈ భాద్యత ను సక్రమంగా నిర్వర్తించి రాష్ట్ర, జిల్లా ,పట్టణ స్థాయిలో ట్రస్మా సంఘ అభివృద్ధికి , పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర స్థాయిలో గళం వినిపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్మా జిల్లా కార్యదర్శి బండి మహాదేవ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చౌకి రమేష్, కూడేల్ రాజేంద్ర ప్రసాద్, దీపక్, భారీ, శంకర్ శర్మ,వెంకట సిద్ధార్త నాగభూషణం, దామోదర్, సుకుమారన్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తి అరెస్టు..

**సూర్య ఇబ్రహీంపట్నం..**



మండలంలోని ఓబులాపూర్ గోదావరి నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న కోజన్ కొతుర్ గ్రామానికి చెందిన దొడ్ల బాజన్న సోమవారం ఉదయం పోలీసుల అదు పులోకి తీసుకున్నారు. అక్రమంగా ట్రాక్టర్ తో ఇసుక తరలిస్తున్నారని సమాచారంతో ఇబ్రహీంపట్నం గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.



## సాదా సీదా గా కొనసాగిన సర్వసభ్య సమావేశం

**సూర్య మేడిపల్లి/బీమారం**

మేడిపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజు నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ దొనకంటి ఉమాదేవి అధ్యక్షతన జరిగిన.ఈ సమా వేశంలో ప్రజాప్రతినిధులు కరువై అధికారుల సమీక్ష గా సాదా సీదా గా కొన సాగింది. మేడిపల్లి, బీమారం రెండు మండలాల నుండి ఎంపీటీసీలు కొం దరు మాత్రమే హాజరైనారు.ఈ సమావేశంలో కొండాపూర్ ఎంపీటీసీ మ్యకల రాజు మాట్లాడుతూ వరద కాలువ తూమ్ ద్వారా కొండాపూర్ ఊర చెరువు కు వచ్చే నీళ్ళ ప్రవాహం రాక చెరువు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ,వెంటనే పనులు ప్రారంభించాలని కోరగా ఇరిగేషన్ ఏ ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ కాలువ పూడిక పనులు చేయించి ఊర చెరువు లోకి నీటి ప్రవాహం వచ్చే విదంగా చర్యలు చేపడుతామని తెలిపాడు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లు వసంత,రవికిరణ్,ఎంపిడిఓ చిరంజీవి, ఎంపీటీసీలు ఆదే రాజన్న,మ్యాకల రాజు,చెన్నమనేని రవీందర్ రావు,భూమేష్ గౌడ్, పన్నాల లావణ్య, నెల్లుట్ల పూర్ణిమ, మ్యాదరి లక్ష్మి,అంకం వినోద,మఖిలి దాసు లు పాల్గొన్నారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని లోని మహిళా అధికారులకు, మహిళా ఎంపీటీసీలు శాలువాలతో సన్మా నించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేట భాస్కర్ కు ఘన సన్మానం

**సూర్య -కోరుట్ల**

ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసెర్చ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డ్ పొందిన సామాజిక ఉద్యమ నాయకుడు పేట భాస్కర్ ను కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి పేట భాస్కర్ నివాసంలో అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా కొంతం రాజం మాట్లాడుతూ పేట భాస్కర్ విద్యార్థి దశ నుండే బడుగు బలహీవర్గాల పక్షాన నిలబడడం అది ఇప్పటివరకు కొనసాగించడం భాస్కర్ చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. పలువురు నాయకులు మాట్లాడుతూ పేట భాస్కర్ గారికి ఈ అవార్డ్ రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి జనిల్, నియోజక యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డీ, ఎస్ సి సెల్ , కిసాన్ సెల్ అధ్యక్షులు బోల్లే నర్సయ్య,మంథని గంగ నర్సయ్య. జక్కుల రాజన్నలో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మహేంద్ర నాథ్

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిరిపురం మహేంద్ర నాథ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం 20వ వార్డు లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహేంద్ర నాథ్ సోదరుడు నిరంజన్ తోపాటు వార్డు లోని పలువురు టీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడైన మహేందర్ నాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీ పథకాల అమలుతో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంట ఉండి కాంగ్రెస్ పార్టీ లక్ష్యాల కోసం కృషి చేస్తానని తెలిపారు.



## రంజాన్ పండుగ ఏర్పాట్లకై కమీషనర్ కు వినతి

**సూర్య, కోరుట్ల టౌన్**



రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా కోరుట్లలోని అన్ని మజీద్‌ల, ఈద్గాల వద్ద పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, త్రాగు నీటి వసతి, విద్యుత్ కోతలు లేకుండా అన్ని మజీద్‌ల వద్ద వీదులలో వీధి దీపాలు వెలిగేలా చూడాలని, అన్ని మజీద్‌లలో ఉన్న మూత్రశాలలను బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేసి, అన్ని వసతులు కల్పించాలని కోరుట్ల మున్సిపల్ కమీషనర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ రేష్మా ఫరిజిన్–రఫీ, 3వ వార్డు కౌన్సిలర్ లక్ష్మన్,ఎండీ జహీర్ అలీ, ఉస్మాన్, రహీం, జవిద్, మోఖీద్, జాకీర్, మన్మన్, జీషాన్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# సెంటినరీ కాలనీ డిస్పెన్సరీలో ఇక పీఎంఈ సేవలు

**- ప్రారంభించిన జీఎం సుధాకర్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు చెందిన ఉద్యోగులు తమ పీఎంఈ పరీక్షల కొరకు 8 ఇంక్లైన్ కాలని డిస్పెన్సరికి వెళ్లవలసిన అవసరం లేదని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు అన్నారు. సోమవారం సెంటినరీ కాలనీ డిస్పెన్సరీలో పీఎంఈ సేవలను ఆయన ప్రారంభించారు. ఉద్యోగుల ఇబ్బందులను గుర్తించిన సింగరేణి యాజమాన్యం సెంటినరికాలని డిస్పెన్సరి లోనే పీఎంఈ సేవలు ప్రారంభించి ఒదన్నారు. పీఎంఈ కేంద్రాన్ని, ల్యాబ్ లో అప్ గ్రేడ్ చేసిన సేవలను, కొత్త పరికరాలను ఆయన ప్రారంభించారు. మొబైల్ మెడికల్ క్యాంపులలో ఉపయోగపడే బ్లడ్ సెల్ కౌంటర్, ఈసీజి మెషిన్, సెంట్రిఫ్యూజ్, స్పైరోమీటర్, డిజిటల్ బీ.పి పరికరం మొదలయిన వాటిని ప్రారంభించారు. వీటి ఖరీదు సుమారు రూ.5 లక్షలని జీఎం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏ.పి.ఏ జీఎం కొప్పుల.వెంకటేశ్వర్లు గౌరవ అతిథి గా హాజరయ్యారు. జీఎం లు మాట్లాడుతూ పీఎంఈ కొరకు రోడ్డు మార్గంలో 5 కి.మీ వరకు వెళ్లడం లో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించమన్నారు. ఈ డిస్పెన్సరి లోనే పీరియాడికల్ మెడికల్ పరీక్ష జరిపే ఏర్పాట్లు చేసామన్నారు. మొబైల్ వైద్యశిబిరాలు పరిసర గ్రామాల్లో నిర్వహించేందుకు అవసరమైన అధునాతన లేబ్ పరికరాలను ప్రారంభించారు. ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి కట్టుబడి ఉంది' అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీ.వై.సీ.ఎం.ఓ డాక్టర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్, ఎ.ఐ.టీ.యు.సీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.వి.రావు, ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకట రమణ, ప్రాజెక్ట్ అధికారి నాలజలా. రాధాకృష్ణ, సివిల్ డీ.జీ.ఎం పీ.వీ.ఎన్ పద్మారాజు, మెడికల్ అధికారి డాక్టర్ వర్ధినేని. కళ్యాణ్ చక్రవర్తి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డీ.వై.పీ. ఎం కావూరి. మారుతి, ఓసీపీ-1 పర్యావరణ అధికారి కిషన్, ఎ. ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మానుమండ్ల శ్రీనివాస్ వినతిపత్రం అందించారు. మండలంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు నాన అవస్థలు పడుతున్నారని చిన్నారులకు కొత్తగా ఆధార్కార్డు దరఖాస్తు చేయాలన్నా,కొత్తగా పెళ్లి చేసుకుని వచ్చినవారి చిరునామా మార్పుతో పాటు, ఆధార్కార్డులో తప్పొప్పుల సవరణకు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి,కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నది. తీరా అక్కడకి వెళ్లాక ఇంటర్నెట్,ఇతర సాంకేతిక సమస్యలతో పనులు జరగడం లేదని,అక్కడ పట్టణ ప్రజలతో పాటు, ఇతర మండలాల ప్రజలు కూడా రావడంతో రద్దీ నెలకొంటుందని మండలంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తే ప్రజలకు వ్యయ ప్రయాసాలు తప్పుతాయని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఆయన వెంట కోరేపు సంపత్,సాయి, మహేశ్ ఉన్నారు.

## కాంగ్రెస్ హయాంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట



**- ఎంపిపి ఆరెల్లి దేవక్కకొమురయ్య గౌడ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంపిపి అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని లోంకకేసారం గ్రామంలో 28 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి ఎంపిటిసి కొట్టే సందీప్, మాజీ సర్పంచ్ ఎండి. మంజూరు లతో కలిసి ఎంపిపి అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ భూమి పూజ చేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పెద్దపీట వేసినట్లు తెలిపారు. మంథని నియోజకవర్గం అభివృద్ధికి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఎంతగానో కృషి చేస్తున్నారని, అన్ని గ్రామాల అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, గత ప్రభుత్వాలు హామీ లకే పరిమితమయ్యాయని , ఇచ్చిన పనులను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేసేందుకు రాష్ట ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారనీ తెలిపారు .తమ పార్టీ నాయకులను విమర్శించడం మాని ప్రజలకు సంక్షేమ పథకాలను మంజూరు చేయడానికి కృషి చేయాలని బీఅర్ఎస్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వీరవేని శ్రీనివాస్,ఎం.డి.సలీం,పిట్టల సదానందం, నామనిరామ్మూర్తి, బోయని కొమురయ్య, రంగు శంకరయ్య, నామిని మహేష్, బోయిని శ్రీధర్, బండి శంకర్, అగ్గి ఓదెలు, బొయిని చంద్రయ్య బుర్ల రాజయ్య ఇరుగురాల సతీష్ రమేష్ సది, ఈర్ల అంజి, రాజయ్య, కొమురయ్య, వేముల సంపత్ , ఈర్ల సతీష్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**-ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు**



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ పరిసర గ్రామాల యువతి, యువకుల కోసం సోలార్ టెక్నీషియన్, డ్రోన్ టెక్నీషియన్, కంప్యూటర్ డి.టి.పి, ఆర్క్ గ్యాస్ వెల్డింగ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సెల్ ఫోన్ టెక్నీషియన్, టూ వీలర్ మెకానిక్ లాంటి 38 రకాల కోర్సులలో ఉచిత శిక్షణ ను ఇవ్వడం జరుగుతుందని ఏ.పి.ఏ జీ.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఆర్జీ-3 ఏ.పి.ఏ ఏరియాలో పరిసర గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సోమవారం జిఎం కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిసర గ్రామాల యువతి,యువకుల కోసం ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ( స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్) ను ఇవ్వడం జరుగుతుందని, ఈ ఉపాధి శిక్షణను పొందగోరు నిరుద్యోగ యువతీ, యువకులు తేదీ 15 మార్చ్ 2024 లోపు దరఖాస్తులను నింపి సంబంధిత సర్టిఫికెట్ల కాపీలతో సహా ఆన్లైన్లో వెబ్సైట్లో అప్లోడ్ చేయవలెను. లేదా నిర్ణీత దరఖాస్తు ఫారం లో నింపి సంబంధిత సర్టిఫికెట్లతో జత చేసి సెంటినరీ కాలనీ లోని సింగరేణి ఎం.వి.టీ.సీ కార్యాలయంలో చేయాలని అన్నారు. గ్రామాలలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కోసం కావలసిన అవగాహణ కల్పించి వారిని దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని గ్రామ కార్యదర్శులను జిఎం కోరారు. ఈ సమావేశం లో ఎస్ఓటు జిఎం జి. రఘుపతి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ మేనేజర్ మల్లన్న, డివైపిఎం గుర్రం శ్రీహరి, ఎస్టేట్స్ అధికారిని ఎస్. శ్యామల లతోపాటు ఇతర అధికారులు, పరిసర ప్రాంతాల గ్రామ పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ పీజీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**సూర్య- పెద్దపల్లి రూరల్**



మండలంలోని మారేడుగొండ గ్రామంలో గాయత్రి డిగ్రీ పీజీ కళాశాల 50 మంది వాలెం టీర్స్తో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరంలో మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏంఈవో టి.సురేందర్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ టి. సురేందర్ కుమార్ మాట్లాడుతూ మీరు భవిష్యత్తులో ఎంప్లాయ్ గా కాకుండా ఎంప్లాయర్ గా కావాలి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను విద్యార్థి దశ నుండే సమాజసేవ నేర్చుకోవాలని అన్నారు. జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ అవరరణలో కలుపు మొక్కలు తీయడం ,పరిసరాలను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమం లొ ఎంపీఓ యు.సుదర్శన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ జానకి దేవి, పంచాయితీ సెక్రటరీ యు.ప్రదీప్, గాయత్రి డిగ్రీ పీజీ కళాశాల కరస్పాడెంట్ అల్లెంకి శ్రీనివాస్, ప్రోగ్రామ్ అధికారి సమద్, అధ్యాపకురాలు ఆమని, గ్రామస్థులు తదితరులు. పాల్గొన్నారు.




## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ముత్యాల మనస్విని పుట్టిన రోజు సందర్బంగా మండలం లోని తుర్కల మద్దికుంట జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, సల్లా, జగన్,పవన్, హెచ్ ఎం మూలరాంరెడ్డి ,ఉపాధ్యాయులు రామచంద్రం,ప్రభాకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు చెల్లించండి

**- కలెక్టర్‌కు వినతి పత్రం**



**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామ పంచాయతీలలో తాము చేసిన అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని చెల్లించాలని కోరుతూ రామగిరి మండల తాజా, మాజీ సర్పంచులు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ ను కలిసి వినతిపత్రం అందించారు. 2019-2024 వ సంవత్సరంలో మధ్య తాము గ్రామాల అభివృద్ధికి నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామన్నారు. ముఖ్యంగా గ్రామాలలో సిమెంటు రోడ్డులు, డ్రైనేజీలు, ప్రకృతి వనాలు, రైతు వేదికలు, వైకుంఠ దామాలు, ట్రాక్టర్ డీజిల్ బిల్లులు, ఇతరాత్ర పనులకు లక్షలాది రూపాయలు వెచ్చించామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటికీ సంబంధించిన రాష్ట్ర, కేంద్ర ఆర్థిక అభివృద్ధి నిధులు 16 నెలలుగా పడలేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొండవీన ఓదెలు యాదవ్ (నాగపల్లి), అల్లం పద్మ తిరుపతి (పన్నూరు), పల్లె ప్రతిమ పివి రావు (రత్నాపూర్), గాజుల ప్రశాంతి (నవాబ్ పేట), మైదం కుమార్ (ఆదివారం పేట), బుర్ర పద్మ శంకర్ (బేగంపేట్), బడికెల విజయ శ్రీనివాస్ (లద్నాపూర్), చింతపట్ల నాగరాజు (పెద్దంపేట్), దాసరి శంకర్ (చందనాపూర్), జగన్నాధుల హరీష్ (సింగిరెడ్డిపల్లి) పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ సాగునీరు వెంటనే విడుదల చేయాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సాగునీరు అందక ఎండిపోతున్న పంట పొలా లను పరిశీలించారు. ఎన్నికల సమయంలో సాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట ప్రకారం ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కాలువ నీరు రాక వాగు ఎండిపోయి చెరువుల్లో భూగర్భ తగ్గడం వల్ల బావుల్లో మోటర్లు సైతం నీరు అందడం లేదన్నారు.గత నెల రోజుల నుండి పొలాలకు నీరు లేక పంటలు ఎండుతున్న రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సారెస్పీ సాగునీరు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువెరుసంపత్ కుమార్, తోటశ్రీధర్, పోగులశ్రీనివాస్, పిల్లల మర్రి రాములు, బంగారిసతీష్, దాసరికృష్ణ, చిర్లంచతిరుపతి, పూరెల్లదిలీప్, దాసరిఆకాష్ , సముద్రాల శ్రీనివాస్, నల్లకేశవరెడ్డి కుమార్, రామకృష్ణ, చోప్పరిసుమన్, తిప్పనినరేష్, ఉమ్మనవేనాఅనిల్, అజయ్ రైతులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

## -సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ముందు కార్మికుల ధర్నా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని , కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సిరిసిల్లలోని ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ముందు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా చేపట్టి అనంతరం ఆఫీస్ ఇన్చార్జి ఘనరాజ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ జిల్లాలోని పంచాయితీలలో పనిచేస్తున్న ఉద్యోగ , కార్మికులకు ఒక్కో గ్రామపంచాయతీలో దాదాపు 4 నెలల నుండి 10 నెలల వరకు కూడా జీతాలు



బకాయి ఉన్నాయని అన్నారు.కార్మికులు వారి కుటుంబాలను పోషించుకోలేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అసలే చాలీచాలని జీతాలతో బతుకుతున్న కార్మికులకు ప్రతినెల జీతాలు ఇవ్వకుండా కార్మికులను ప్రభుత్వాలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాలు మారినా,పాలకులు మారినా పంచాయతీ కార్మికుల జీవితాలు మాత్రం మారడం లేదని మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ జీతాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించి కార్మికులపై వేధింపులు, అక్రమ తొలగింపులు అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు వారాంతపు సెలవులు, పండుగ సెలవులు, అర్జీత సెలవులు ఇవ్వాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించేంతవరకు కార్మికులు దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తారని, మార్చి 21న చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అన్నాల్దాస్ గణేష్ , లింగంపల్లి కృష్ణవేణి , బుర్ర శ్రీనివాస్ , వర్కోలు మల్లయ్య , శ్రీనివాస్ , నరసయ్య , అంజయ్య , బిక్షపతి , రవీందర్ , నరసయ్య , సురేష్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి కార్మికులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో 50 దరఖాస్తులు

## -ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చే దరకాస్తులు ఆయా శాఖల అధికారులు పరిశీలించి, వేగంగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 23, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 14, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 3, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి 3, చందుర్తి, కోనరావుపేట, తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయాలు, టౌన్ ప్లానింగ్, ఉపాధి కల్పన, సర్వే, డీఆర్డీఓ కార్యాలయాలకు ఒకటి చొప్పున మొత్తం 50 దరఖాస్తులు వచ్చాయి.

**-వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు సేవలు**

కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రధాన ద్వారం వద్ద హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు సాయం చేసేందుకు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించారు. ప్రజావాణికి వచ్చే వృద్ధులు, దివ్యాంగులను వీల్ చైర్ లో కూర్చోబెట్టి దరఖాస్తుకు చేసుకునేందుకు తోడ్పాటు అందిస్తున్నారు. అలాగే నడవలేని వారికి నడవలేని వారికి మాన్యువల్ ట్రై సైకిల్స్, చెవిటి వారికి వినికిడి యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రమేష్, రాజేశ్వర్, జెడ్పీ సీఈఓ ఉమారాణి, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం ప్రహరీ గోడకు భూమి పూజ

**సూర్య తంగళ్లపల్లి**

చిన్న లింగాపూర్ గ్రామంలో అంగన్వాడి భవన ప్రహరీ గోడ నిర్మాణానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులతో భూమి పూజ చేసిన జెడ్పిటిసి పూర్మాని మంజుల లింగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాల్గం ప్రవీణ్, ఎంపీటీసీ బైరినేని రాము,ఎన్ ఎస్ యు ఐ నియోజక వర్గ అధ్యక్షులు చుక్క శేఖర్, మహిళా మండల అధ్యక్షులు హరికరెడ్డి,శోబా,జయ, హసిన ,ప్యాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ మంద నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం రవీందర్, రెడ్డి శ్రీరాముల, వెంకటేష్ అనిల్, శ్రీను, ఎల్లయ్య, మాధవ రెడ్డి, సూపర్వైజర్ సుస్మిత, సంకరవ్వ, మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.





# మహిళలే ఈ సమాజానికి మణిహారాలు.

## - మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

**సూర్య సిరిసిల్ల టౌన్**

పురపాలక సంఘ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి అధ్యక్షతన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ జిందం కళ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ ప్రజా ప్రతి నిధులకు,పట్టణ మహిళా సోదరిమణులందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళలే ఈ సమాజానికి మణిహారాల ని,ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడే దేవతలు ఉంటారని అన్నారు.మహిళలు నేటి ఆధునిక ప్రపంచంలో పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుంటూ తల్లిదండ్రులకు, భర్తకు అన్ని విషయాలలో బాసటగా నిలుస్తున్నార ని అన్నారు.లింగ వివక్ష లేని సమాజాన్ని ఏర్పాటు చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనీ,సమసమాజ నిర్మాణ ఏర్పాటు మనందరి బాధ్యతని అన్నారు.అనంతరం మహిళా పాలకవర్గ సభ్యులను,మహిళా ఉద్యోగు లను పురపాలక సంఘం తరఫున ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్,కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, అధికారలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో సిసి రోడ్డు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

మండల కేంద్రం లో సోమవారం సీసీ రోడ్డు పనులకు జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, సిరిసిల్ల జిల్లా బీజేపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, భూమిపూజ చేశారు. సోమవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లో ఎంపి బండి సంజయ్ మంజూరు చేసిన 12 లక్షలతో వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో సీసీ రోడ్లకు నిర్మాణానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, బిజెపి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు అనసూయ నరసింహులు, పందిర్ల నాగరాణి పరుశరాములు, మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి, వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ నంది కిషన్ వైస్ చైర్మన్ పల్లవి ప్రభాకర్ రెడ్డి, బందారపు లక్ష్మారెడ్డి యమగోండ కృష్ణారెడ్డి, వడ్నాల నారాయణ, రాగుల గాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ యూత్ నాయకులు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకుడు సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ధాన్యానికి 500 బోనస్ ను ఎన్నికల కోడ్ రాక ముందుకే జీవో విడుదల చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండిస్తున్న క్వింటాలు ధాన్యానికి 500 రూపాయలు బోనస్ మేము అధికారంలోకి రాగానే ఇస్తామని చెప్పడం జరిగిందని గుర్తు చేస్తూ, కాంగ్రెస్ తెచ్చిన కరువుతో కాళేశ్వరం జలాలు ఎత్తి పోయకపోవడంతో ప్రాజెక్టు లలో నీరు లేక తెలంగాణ మెట్ట ప్రాంతం భూగర్భ జలాలు అడుగంటి పోవడం జరిగిందని, రైతులకు ఎప్పుడు లేని విధంగా ట్యాంకర్లతో నీళ్లు పోసే పరిస్థితి వచ్చిందని, మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున రేపు జరిగే క్యాబినెట్ భేటీలో బోనస్ పై జీవో విడుదల చేయాలని కోరారు.లేనియెడల బిఆర్ఎస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు ఇమ్మనేని అమర్ రావు,నల్లగొండ ప్రవీణ్ గౌడ్, పూర్ణ చెందర్,చెన్నమనేని రాజేశ్వరరావు,రాజు గౌడ్ అంజయ్య,సాయిరాం,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు సౌకర్యాలు కల్పించాలి

## -పీస్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా లోని అన్ని మసీదులు, ఈద్గాల వద్ద సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. రంజాన్ మాసం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలోని ఆడిటోరియంలో వివిధ శాఖల అధికారులు, మసీద్, ఈద్గా కమిటీలు, ముస్లిం నాయకులతో సోమవారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో మసీదులు, ఈద్గాల వద్ద నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని, తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. నమాజ్ చేసే సమయంలో విద్యుత్ సరఫరా లో కోతలు ఉండకూడదని సూచించారు. ఖబ్రస్థాన్ల వద్ద మొరం పోసి చదును చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని వివరించారు. పట్టణాల్లో మున్సిపల్, గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పోలీసులకు సూచించారు. పలువురు ముస్లిం నాయకులు అధికారుల దృష్టికి సమస్యలు తీసుకురాగా, పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ముస్లింలు అందరూ రంజాన్ పండుగను శాంతి యుతంగా, సుఖ శాంతులతో చేసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రమేష్, రాజేశ్వర్, ఇంచార్జీ డిస్ట్రిక్ట్ మైనార్టీ అండ్ వెల్ఫేర్ ఆఫీసర్ రాధాబాయ్, వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, డీసీఎస్ఓ జితేందర్ రెడ్డి, ఓఎస్డీ సురేమియా తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ కి రాజీనామా

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ దంపతులు నేవురి వెంకట్ రేడ్డి,మమతలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య కు పంపారు. ఆయన బీఆర్ఎస్ పార్టీ కోసం10 సంవత్సరాలు కష్టపడ్డానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించలేదని తెలిపారు. సర్పంచ్ దంపతులు త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారని పలువులు గుసుసులాడుతున్నారు.

# ఉపాధి కోరుతూ రోడ్డెక్కిన సిరిసిల్ల నేతన్నలు

**- సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో -కార్మికులకు వెంటనే ప్రభుత్వ ఆర్డర్లు అందించాలి**

**-తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ డిమాండ్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**





సిరిసిల్ల లోని పవర్ లోన్ కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ మరియు అనుబంధ రంగాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ నుంచి ర్యాలీగా బయలుదేరిన నేతన్నలు అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ మీద ఆధారపడ్డ కార్మికులకు గత రెండు నెలలుగా ప్రభుత్వం వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లు ఇవ్వకపోవడం వల్ల పవర్లూమ్, అనుబంధం రంగాల కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఉపాధి లేక కార్మిక కుటుంబాలకు పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో పస్తులు ఉండే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 20 వేల మంది కార్మికులు ఆధారపడ్డ సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమలో సంక్షోభం నెలకొన్నా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కార్మికులకు ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తో పాటు చేనేత, టెక్స్టైల్ మంత్రిని, అధికారులను కలిసి కార్మికులకు ఉపాధి కల్పించాలని,సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత నెల రోజులుగా వినతిపత్రాలు అందజేసినా లాభం లేకుండా పోయిందని వాపోయారు.కార్మికుల గోడును ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయినప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికులకు ఉపాధి కల్పించడంలో చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రభుత్వ రంగ సంస్థలకు కావలసిన వస్త్రాలను సిరిసిల్ల పవర్లూమ్ కార్మికుల ద్వారా ఉత్పత్తి చేయించాలని డిమాండ్ చేశారు. సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం,ముఖ్యమంత్రి సిరిసిల్ల నేతన్నల ఆకలి కేకలను అర్థం చేసుకొని వెంటనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో పూర్తిస్థాయిలో పని ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కార్మికులు అందరికీ ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టకుంటే మార్చి 14వ తేదీన కార్మికులందరితో 24 గంటల పాటు నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. నేతన్నల రాస్తారోకోతో సుమారు గంటసేపు అంబేద్కర్ చౌక్ వద్ద వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది దీంతో పట్టణ సీఐ రఘుపతి జోక్యం చేసుకొని సిఐటియు నాయకులు బలవంతంగా పోలీస్ స్టేషన్కు తరలించారు. పోలీసుల చర్యను నిరసిస్తూ కార్మికులు అంబేద్కర్ చౌక్ వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి పోలీస్ స్టేషన్ ను ముట్టడించారు.కార్మికులకు ఉపాధి కల్పించాలని ఉద్యమిస్తే నాయకులను, కార్మికులను అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొనే కాంగ్రెస్ సర్కార్ కు తగదని సిఐటియు నాయకులు విమర్శించారు. అక్రమ అరెస్టులు కేసులతో ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ,ఎలిగేటి రాజశేఖర్ , అన్నల్దాస్ గణేష్,తంగళ్ళపల్లి ఆసాముల సంఘం అధ్యక్షులు గోనె పరశురాములు,పవర్లూమ్ నాయకులు నక్క దేవదాస్,గుండు రమేష్, వార్పిన్ యూనియన్ నాయకులు సిరిమల్ల సత్యం,ఉడుత రవి,వైపని యూనియన్ నాయకులు కుమ్మరి కుంట కిషన్, ఆడెపు సంపత్, శ్రీనివాస్,అశోక్, కుడిక్యాల కనకయ్య, మోర తిరుపతి, మల్లేశం,సురేష్, చంద్రకాంత్, శేఖర్, రాజమల్లు, సదానందం, రవీందర్, వేణు, రాజు, సంపత్, సతీష్ పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య గొల్లపల్లి**



ధర్మపురి నియోజకవర్గం రానున్న లోక్ సభ ఎన్నికల్లో నేపథ్యంలో గొల్లపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం సోమవారం ఏర్పాటు చేయగా మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే ఒక ప్రభలమైన శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఉంది. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని అరుదైన ఖ్యాతి గౌరవం బీఆర్ఎస్ సొంతం అన్నారు. తెలంగాణను దేశంలోనే ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. లక్షల కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఉద్యమం నుంచి పుట్టిన పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాల తో గద్దెనెక్కింది ఈ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గుర్తు చేస్తూ ప్రజలకు వివరించాలి అన్నారు. కెసిఆర్ పాలనలో జీవన్ రెడ్డి ఒక్క సుక్క నీళ్ళు రాలేదు అని మాట్లాడారు..ల్ మరి ఇప్పుడు నీళ్ళు ఎందుకు రావడం లేదో చెప్పాలి అన్నారు. కెసిఆర్ రాష్ట్రంలో 46 వేల చెరువులను మరమ్మతులు చేసి నిండు కుండలా నింపినాడు వాగులపై తూములు, చెక్ డ్యాంలు నిర్మించారు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రివర్స్ పంపింగ్ ద్వారా రైతుకు నీళ్ళు అందించారు.కాంగ్రెస్ పార్టీ వచ్చి మూడు నెలలు గడవకముందే సాగు నీళ్ళు అందక రైతులుగోస పెడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కెసిఆర్ లక్షల కోట్ల రూపాయలు అవినీతి చేసారని, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

**కాళేశ్వరం ప్రాజెక్టు ప్రచారం దుష్ప్రచారం చేస్తు..**

మొత్తం కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను నామరూపాలు లేకుండా చేస్తాడని, బాజాప్తగా ముఖ్యమంత్రి హోదాలో ఉండి అంటున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు జడ్పీటీసీ గోస్కుల జలందర్ గారు, ఎంపీపీ నక్క శంకరయ్య, ప్యాక్స్ చైర్మన్ లు డా. రాజ సుమన్ రావ్, గందే వెంకట మాధవ్ రావ్, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్ , పార్టీ మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మరాంపెల్లి బాబు, జిల్లా సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు నేరేళ్ల గంగరెడ్డి, రైతు బంధు జిల్లా డైరెక్టర్ అశోక్ రావ్, దాసరి శంకరయ్య, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు బలభక్తుల కిషన్, అవారి చందు, సామల విరస్వామి, మ్యాదరి రమేష్, మండల యూత్ కోఆర్డినేటర్ కసాని గంగాధర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ లు నవ్వా తిరుపతి, రెవెళ్ల సత్యం, డైరెక్టర్లు ఎంపీటీసీలు తాజా మాజీ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, గ్రామ

# అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ

**- శంకుస్థాపనలు చేసిన వాటికే మళ్లీ శంకుస్థాపనలు - ౯౦ రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సాధించింది శూన్యం**

**-మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**సూర్య-గోదావరిఖని:**

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడం అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధుల బాధ్యత అనే వాస్తవ విషయాన్ని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు గమనించాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ కోరారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి ప్రధాన చౌరస్తాలోని వారి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో రెండేళ్లపాటు కరోన సృష్టించిన ఆర్థిక సంక్షోభం లో రాష్ట్రం, దేశం, ప్రపంచమే కొట్టుమిట్టాడిన సందర్భాలను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు రామగుండం నగరానికి టియుఎఫ్ఐడిసి కింద రెండు దఫాలుగా మొత్తం రూ.100 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని, ఆ తదుపరి ఎన్నికలు రావడం, తమ ప్రభుత్వం అధికారంలోకి తిరిగి రాకపోవడంతో, తాము మంజూరు చేసిన రూ.100 కోట్ల రూపాయల పనులకు ఇప్పుడు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని వివరించారు. గతంలోనే తాము ఇట్టి పనులకు శంకుస్థాపనలు చేశామని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వారు మళ్లీ శంకుస్థాపనలు చేయడం ద్వారా ప్రజలను అయోమయానికి గురి గురి చేస్తున్నారని అన్నారు. డీఎఫ్ఎంటి నిధులు రూ.54.10 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని, 2019 లోనే తాను తిలక్ నగర్ డౌన్ లో ఉన్న సింగరేణి పాత స్కూల్ ను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ గా అభివృద్ధి చేయాలంటూ అప్పటి సింగరేణి సిఅండ్ ఎండికి అనేకమార్లు విన్నవించిన సందర్భంలో, 2022 ఫిబ్రవరి నెలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు సింగరేణి అనుమతి ఇచ్చిందని, ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రజాప్రతినిధి తాను ఏదో సాధించానని గొప్పలు చెప్పుకోవడం చూస్తుంటే తనకు తుపాకి రాముడు గుర్తుకు వస్తున్నాడంటూ ఎద్దేవా చేశారు. 90 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సాధించింది ఏమీలేదని, రామగుండం నియోజకవర్గంలో సైతం ఆ పార్టీ ప్రజా ప్రతినిధి కొత్తగా తీసుకువచ్చింది ఏమీ లేదని, అనవసరంగా తనపై, గత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రజలను మరో మారు మాయమాటలతో మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నో అడ్డదారులు తొక్కిందని, ప్రజలను మభ్యపెట్టి, మోసం చేసి, అమలు కాని హామీలు ఇచ్చింది నిజం కాదా అని చందర్ ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేయాలని, ప్రధానంగా మహాలక్ష్మి పథకానికి సంబంధించి రూ.2500 మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, లేకుంటే మహిళల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కేసులు ఎదుర్కొనడమే కాకుండా జైలు జీవితాన్ని సైతం తాము అనుభవించామని, ఇప్పుడు కొత్తగా దిష్టిబొమ్మ దగ్ధం చేసినందుకు తమ పై కేసులు నమోదు చేయడం తో తాము భయపడేది లేదని తేల్చి చెప్పారు. రాబోయే కాలంలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెపుతారని చందర్ స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి, గోపు ఐలయ్య యాదవ్, కార్పొరేటర్లు పెంట రాజేష్, ముదాం శ్రీనివాస్, నాయకులు జాహీద్ పాషా, బొద్దు రవీందర్, నూతి తిరుపతి, అచ్చె వేణు తదితరులు పాల్గొన్నారు.




**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**విలేకరులు కావలెను**

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**పెద్దపల్లి**

- పెద్దపల్లి టౌన్ ◆ పాలకుర్తి ◆ రామగుండం
- ఎన్టీపీసీ ◆ అంతర్గాం

**సిరిసిల్ల**

- గంభీరావుపేట ◆ వేములవాడ రూరల్ ◆ వీర్నపల్లి

**కరీంనగర్**

- కరీంనగర్‌టౌన్ ◆ గంగాధర
- రామడుగు ◆ సైదాపూర్

**జగిత్యాల**

- సారంగపూర్ ◆ వెల్గటూర్
- పెగడపల్లి ◆ మెట్‌పల్లి రూరల్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య

ఆసక్తి గలవారు సంప్రదించగలరు
కరీంనగర్ యూనిట్
సెల్: 94929 83400

# మహిళతోనే మానవ ప్రగతి

## - ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి



**సూర్య సెంటినరీ కాలనీ**

మహిళ తోనే మానవ ప్రగతి అని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి, కొప్పుల విజయలక్ష్మి అన్నారు.సింగరేణి సేవా సమితి ఆర్జీ-3 %ఔ% ఏ.పి.ఏ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కమ్యూనిటీహాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను సేవా అధ్యక్షురాలు ఎన్. అలివేణి సుధాకర రావు, కె. విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కేక్ ను కట్ చేసి అందరికి అభినందనలు తెలిపారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో సేవా సభ్యులు, సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. అలాగే వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళతోనే మానవ మనుగడ అని, ఆమె సహకారం లేనిదే ప్రగతి శూన్యం అని, భార్యగా సమాన బాధ్యతలను నిర్వహిస్తూ గృహిణిగా, ఉద్యోగినిగా సేవలం దిస్తున్న మహిళలను గౌరవించాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంతో, చాకచక్యంతో ముందుకెళ్లాలని అన్నారు. సింగరేణి సంస్థ మహిళల అభివృద్ధికోసం పాటు పడుతూ నిరుద్యోగ యువత కోసం టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ లాంటి డిమాండ్ ఉన్న వృత్తి శిక్షణ కోర్సులను ఉచితంగా నిర్వహిస్తుందన్నారు. ఇట్టి వేడుకలకు ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకర్ రావు, ఏ.పి.ఏ జీ. ఎం శ్రీ కె.వెంకటేశ్వర్లు లు హాజరై మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గుర్రం శ్రీహరి, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారులు పి.రాజేశం, మతిన్ హుస్సేన్, సేవా కార్యదర్శి కె. మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్.ఉమాదేవి, లేడీస్ క్లబ్ కార్యదర్శి సిహెచ్. గీతా రాణి, సేవా కోఆర్డినేటర్ బి. రాయమల్లుతో పాటు మహిళా ఉద్యోగులు, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు, ఇతర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధికి సింగరేణి కృషి

## - జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జి.దేవేందర్

**సూర్య సెంటినరీ కాలనీ**



జనాభాలో సగమై ఉన్న మహిళలకు తగిన ప్రాధాన్యతనిస్తే దేశం మరింతగా అభివృద్ధి చెందుతుందని, సింగరేణి కాలరీస్ కంపెనీ మహిళల ఆర్థికాభివృద్ధికి, సాంఘిక అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జి.దేవేందర్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో ఆయన ప్రసంగించారు. సింగరేణిలో మహిళల ఆర్థిక స్వావలంభన కోసం సింగరేణి సేవాసమితి ద్వారా గత 20 సంవత్సరాలుగా అనేక వృత్తి శిక్షణలను ఉచితంగా అందించామని, దాదాపు 15 వేల మంది ఈ శిక్షణ లు పొందారని, అనేకమంది స్వయం ఉపాధి బాట పట్టారన్నారు. పోలీసు రిక్రూట్మెంట్ లో కూడా మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో సింగరేణి ప్రాంతం నుంచి అనేకమంది పోలీసు ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సింగరేణి వ్యాప్తంగా 12 ఏరియాలో ఘనంగా నిర్వహిస్తున్నామని వివరించారు. సింగరేణి నిర్వహించే ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు సాధించారని వివరించారు. అడిషనల్ జనరల్ మేనేజర్ ఎన్.వి రాజశేఖర్ రావు మహిళా దినోత్సవ ప్రాధాన్యత గురించి, సింగరేణిలో మహిళల అభ్యున్నతికి తీసుకున్న చర్యలు గురించి వివరించారు . సింగరేణి ఉద్యోగి ప్రజాకవి జయరాజ్ ఈ సందర్భంగా మహిళా శక్తి పై పాటలతో ఉత్తేజ పూరితంగావివరించారు. షర్మిల మోజెస్, లక్ష్మీ ప్రియ సమాజాభివృద్ధిలో మహిళలపాత్ర పై ప్రసంగించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ లో పనిచేస్తున్న మహిళలకు వివిధ క్రీడా, సాంస్కృతిక విభాగాలలో పోటీలు నిర్వహించగా సేవ నాయకురాలు స్వరూప దేవేందర్ ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించడం జరిగింది.

# గృహ జ్యోతి పథకంపై హర్షం వ్యక్తం చేసిన మహిళలు

**సూర్య ఎండపల్లి**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలలో భాగంగా గృహ జ్యోతి పథకం కింద ప్రభుత్వం అందించే 200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ఎండపల్లి మండలంలో విజయవంతంగా అమలు అవుతుంది, విద్యుత్ సిబ్బంది జీరో బిల్ ప్రింట్ తీసి ఇవ్వడం తో గ్రామాల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని ఉండేడ గ్రామంలో భాగంగా 200 యూనిట్ల వరకు లబ్ధిదారులకు జీరో విద్యుత్ బిల్లులు జారీ అవుతున్నాయి. జీరో బిల్ కోసం తెల్ల రేషన్ కార్డు ఉండి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిని అర్హులుగా ప్రభుత్వం పేర్కొంది. జీరో బిల్లులు పొందడం విద్యుత్ వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతోందని మండల వ్యాప్తంగా ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.





# ఎంపీడీవో, ఎపివో లకు రికవరి వర్తించదా

## - తప్పుల తడకగా ఉపాధి పనులు -సోషల్ ఆడిట్ లో బట్టబయలు
## - 57వేలలిరికవరీ ఆదేశించిన అధికారులు

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని మండల పరిషత్ కార్యాలయం అవరణ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో సిబ్బంది అవకతవకలు భారీ స్థాయిలో బయటపడ్డాయి. సోమవారం 2022, 23 సంవత్సరానికి చేపట్టిన పనులకు 14వ సోషల్ ఆడిట్ మండల సభ చేపట్టారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డిఆర్డిఓ మదన్ మోహన్ హాజరయ్యారు. ఎంపీడీవో స్వరూప అధ్యక్షతన గ్రామాల్లో జరిగిన అవకతవకలను తనిఖీ బృందం వివరించింది. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 24 గ్రామాల్లో జరిగిన అక్రమాలకు 57,717 రూపాయలు రికవరీ కోసం అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అత్యధికంగా పూడూరు విలేజ్ లో అవకతవకలు జరిగినట్టు గుర్తించి 9700, రికవరికి ఆదేశాలు జారీ చేశారు. కాగా లక్షల్లో జరిగిన అవినీతికి కేవలం వేలల్లో రికవరీకి ఆదేశాలు జారీ చేయడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. మండలం లోని ఫీల్డ్ అసిస్టెంట్లను,పంచాయతీ కార్యదర్శులను, టెక్నికల్ అసిస్టెంట్ లను, కంప్యూటర్ ఆపరేటర్లను పని తీరు పై పర్యవేక్షణ చేయాల్సిన ఏపివో, ఎంపీడీవోలకు మండల బాధ్యులైన వారికి మాత్రం ఎలాంటి రికవరీ విడుంచకపోవడం తో మండల ప్రజలు ఆచ్చార్యం వ్యక్తం చేస్తున్నారు.దీంతో పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. లేబర్లు లేకుండా స్థానిక మండల ప్రజలు లేకుండానే మండల సభ కొనసాగింది. దీంతో పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# పలు కుల సంఘాలకు నిధులు మంజూరీ చేసిన ఎమ్మెల్సీ

**సూర్య రాయికల్**

రాయికల్ మండలం లోని అయోధ్య గ్రామంలో పలు కుల సంఘా భవనాలు నిర్మాణం కోసం ఎమ్మెల్సీ,మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి నిధులు మంజూరు చేశారు. గ్రామం లోని యాదవ,రెడ్డి కమ్యూనిటీ ,ఎస్సీ మాల,మాదిగ, మున్నూర్ కాపు కుల సంఘ భవనాలకు ఒక్కో కుల భవనానికి 3 లక్షల రూపాయల నిధులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మంజూరు చ్టేశారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఎమ్మెల్సీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొండపల్లి రవీందర్రావు, గ్రామ ఎంపీటీసీ రాణవేణి భారతి రవీందర్,నాయకులు జగదీశ్వర్ రెడ్డి, రాజేందర్ యాదవ్, రాములు వివిధ కుల సంఘాల పెద్ద మనుషులు పాల్గొన్నారు.





# కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య,రాయికల్**

రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే పట్టణంలోని బాలుర పాఠశాలలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో 250మందికి కంటి పరీక్షలు చేయగా,150మందికి కంటి ఆపరేషన్ కోసం గుర్తించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు లయన్స్ క్లబ్ సుమారు 1800 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.పద్మశాలి సేవా సంఘంలో నిర్వహిస్తున్న ఆక్యుప్రెషర్ తెరఫీ చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో నిరుపేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ ఖయ్యూం,కంటి వైద్యులు డాక్టర్ ప్రభాకర్,లయన్స్ క్లబ్ డీసీలు మ్యా కల రమేష్,బత్తిని భూమయ్య,అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి,ప్రధాన కార్యదర్శి మోసారపు శ్రీకాంత్,కోశాధికారి గంట్యాల ప్రవీణ్,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,కనపర్తి శ్రీనివాస్,ఎద్దండి దివాకర్,బొమ్మ కంటి నవీన్, మండలోజు శ్రీనివాస్,పారిపెల్లి శ్రీనివాస్,ఆడెపు రాంప్రసాద్,కుర్మా సుదర్శన్, కొత్తపెల్లి రంజిత్,సామల్ల గోపాల్, విద్యాసాగర్ పాల్గొన్నారు.



# పెద్దపాపయ్య పల్లెలో పోలీసుల కవాతు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం సోమవారం హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామంలో పోలీసులు, జవానులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత వాట్సప్ గ్రూపు నందు అభ్యంతరమైన మెసేజ్ లు షేర్ చేయకూడదని, ఎలాంటి మీటింగ్ కైనా ముందస్తు అనుమతులు తీసుకోవాలని అన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్, 40 సిఐఎస్ఎఫ్ అధికారులు, జవానులు, కరీంనగర్ ఎస్ఏటి స్పెషల్ టీం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

## - అధికారులకు వినతి పత్రం అందించిన జడ్పిటిసి తిరుపతిరెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఎస్సారెస్పీ ఈ ఈ కి కాల్వ శ్రీరాంపూర్ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి వినతిపత్రం అందజేశారు. కాల్వ శ్రీరాంపూర్ చివరి ప్రాంతాలకు డి 86, డి 83 కెనాల్ కాల్వలు ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఎస్సారెస్పీ అధికారులను వినతి పత్రంలో కోరారు. సుమారు మండలంలో 30 వేల ఎకరాలు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని అధికారులకు వివరించారు. వరి, మొక్కజొన్న పంటలకు కనీసం ఇప్పటికైనా ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.

# ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



జాగృతి మండల సమాఖ్య అధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రామీణ అభివృధి అధికారి రవీందర్ హాజరై మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కలిగి వుండాలని, కుటుంబ ఆర్థిక అభివృద్ధికి మహిళల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ జిల్లా మేనేజర్ వెంకటేష్ , డి. పీ. యం. తిరుపతి , ఎ. పి. యం సంపత్ , సీసీ లు, అన్ని గ్రామ సంఘాల అద్యక్షులు, కార్య దర్శిలు పాల్గోన్నారు.

# గంజాయి సేవించి జీవితం నాశనం చేసుకోవద్దు

## - డీఎస్పీ రఘు చందర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్ధాలకు బానిసలై వారి భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దనీ జగిత్యాల డి ఎస్ పి రఘు చందర్ అన్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గంజాయి సేవిస్తూ పట్టుబడి జగిత్యాల సబ్ జైల్ లొ ఉన్న వారికి సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కావడం ద్వారా చాలావరకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు. ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల బారిన పడిన యువకులు సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడుచుకోవడానికి ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం మంచి మార్గమని అయినా మార్పు రాకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు . చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని లేని పక్షంలో చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కౌన్సిలింగ్ లలో కూడా మాదక ద్రవ్యాల అలవాటు మానుకోలేని వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గంజాయికి అలవాటు పడి మానుకో లేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేయబడిన డి అడిక్షన్ సెంటర్ లో ఉచితంగా కౌన్సిలింగ్ అందించడం జరుగుతుందని చుట్టుపక్కల లేదా గ్రామాల్లో ఎవరైనా గంజాయి కి అలవాటు పడిన పరిస్థితి ఉంటే వారి యొక్క వివరాలను తెలపాల్సిందిగా సూచించారు. గంజాయి అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కౌన్సిలర్ నాగేశ్వర్ ద్వారా గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి, ఆరోగ్య సమస్యల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ టిఎస్- నాబ్ కోఆర్డినేటర్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు, సబ్ జైలర్ మొగిలేష్ పాల్గొన్నారు.

# కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన కేంద్ర సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ కు విచ్చేసిన సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో సోమవారం నాడు వన్ టౌన్ పోలీసు స్టేషన్ ల పరిధిలో, గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కరీంనగర్ బైపాస్ వద్ద ప్రారంభమై కోతిరాంపూర్, మైసూర్ బేకరీ, గణేష్ నగర్, అంబేద్కర్ స్టేడియం మీదుగా భగత్ నగర్, పెద్దమ్మతల్లి గుడి వద్ద ముగిసింది. ఈ ఫ్లాగ్ మార్చ్ నందు సీ.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు మరియు స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సీ.ఐ.ఎస్.ఎఫ్ సేవలు వినియో గించనున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ , కంపెనీ కమాండంట్ విక్రాంత్, అసిస్టెంట్ కమాండంట్ విజేందర్, ఇన్స్పెక్టర్ లు సరిలాల్ (వన్ టౌన్), రమేష్ (టూ టౌన్) ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి..

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ వినీత రెడ్డి...

**సూర్య చిగురు మామిడి....**

మండలంలోని ప్రతి గ్రామము అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని,ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె రామంచ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరైన సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాగిరెడ్డిపల్లి గ్రామానికి 10లక్షల రూపాయలు, రామంచ గ్రామానికి 16లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు.తమ గ్రామాలకు నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ కు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డీఈ రవి ప్రసాద్,ప్రత్యేక అధికారులు డిప్యూటీ తాసిల్దార్ పార్థసారథి,కాజా మొయినుద్దీన్, ఎంపీటీసీ సభ్యుడు ఏలేటి రవీందర్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శులు సూర్య,సుమన్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డి,నరాల రాజయ్య,గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశం,మాజీఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి,నాయకులు కాత తిరుపతి,వెల్దండి వేణు,మంద ఎల్లయ్య,కూతురు మల్లారెడ్డి,బొమ్మగాని పరశు రాములు,సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి, దొబ్బల బాబు,మూల శ్రీనివాస్,గుంటి ఎల్లయ్య,బొమ్మగాని రాజు, కొంకట రాములు, ఐలయ్య,సదానందం, స్వామి, శ్రీధర్, మానేటి జయపాల్ రెడ్డి, వంటకాల రంజిత్ రెడ్డి, తిరుపతి,బాపురెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





# మహిళా డప్పు కళాకారులకు బూట్లు పంపిణీ చేస్తూ అభినందించిన

## - ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ,

**సూర్య శంకరపట్నం**

మండల పరిధిలోని ములంగురు గ్రామ శివారులో శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు డాక్టర్ అనురాధ ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి అనురాధ మాట్లాడుతూ, మండల మహిళా కళాకారులు డప్పు సప్పులతో నృత్యాలు చేయడం ఎంతో ఆకట్టుకున్నదని మహిళలు ఉత్సాహంగా తప్పులు కొడుతు నృత్యాలు చేస్తున్న దృశ్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో గమనించినట్లు ఆమె తెలిపారు. ఈ మహిళా డప్పు కళాకారులు కాళ్లకు చెప్పులు లేకుండా పర్యటనలో వందల కిలోమీటర్ల వరకు వేగవంతంగా కొడుతూ నృత్యాలు చేయడం ఎంతో గొప్ప విషయంగా ఆమె మహిళలను బూట్లు పంపిణీ చేస్తూ వారిని అభినందించింది. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అనేక సంక్షేమాలు పథకాలు ప్రవేశపెట్టారని వాటిని సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో ఎదగాలన్నారు , మహిళలు ఎమ్మెల్యే సత్యనారాయణ తో పాటు డాక్టర్ అనురాధ ను శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, కాంగ్రెస్ మండల నాయకులు, మహిళా కళాకారులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయ భూములకు కంచె ఏర్పాటు చేయాలి

**సూర్య, కోరుట్ల టౌన్:**

పట్టణంలోని దేవాలయాల భూములను కాపాడాలని వెంటనే దేవాలయ భూములకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కంచ ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేసారు. పట్టణంలో పలు సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కరించాలని మున్సిపాలిటీలో కోరుట్ల పట్టణ సమస్యలపై అధికారులను కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్, చైర్పర్సన్, ఎమ్మెల్యే కోరుట్ల పట్టణంలోని గౌరవ మాజీ మంత్రులు కీర్తిశేషులు శ్రీ జువ్వాడి రత్నకరరావు విగ్రహానికి భారతీయ జనతా పార్టీ కూడా ఆమోదం తెలపడం జరిగింది.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రెవెల్లి రాయమల్లు(45) బసంత్ నగర్ కు చెందిన బరిగల రాములు పశువులకు కాపరిగా పనిచేస్తున్నాడు. రోజువారీగా కొత్తపెల్లి గ్రామం నుండి వచ్చి పశువుల మేతకని మానుపాటి రాజయ్య తో కలిసి ఇద్దరు పశువులను మేత కోసం రాగినేడు చెరువు దగ్గరకు వెళ్ళారు. పశువులు మేత కోసం చెరువులోకి దిగగా రాయమల్లు చెరువులో దిగి పశువులను మలుపుతుండగా ప్రమాదవశాత్తు జారి చెరువులో పడిపోయాడు. ఎంతసేపటికి రాకపోయేసరికి చెరువు దగ్గరకు రాజయ్య వెళ్లి చూడగా చెరువులో పడి ఉండడాన్ని గమనించారు. అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య రేవెల్లి స్వరూప, ఇద్దరు కూతుర్లు పూజిత, శ్రేయ ఉన్నారు. భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ లో చేరిన రామాజిపేట్ నాయకులు

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం రామాజిపేట్ గ్రామనికి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు, రిటైర్డ్ పంచాయితి రాజ్ ఏ.ఈ. వెంకట్రామ రావు,బేతి రాజేందర్ లు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్రసవాల సంఖ్య పెంచాలి

## - విధులకు రాని డాక్టర్లకు మెమోలు

## - డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రసవాలు తగ్గాయని, డాక్టర్లు వాటిని పెంచే విధంగా కృషి చేయాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం హుజురా బాద్ ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రసవాల విభాగాన్ని, రక్త పరీక్ష కేంద్రాన్ని, వివిధ విభాగాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురికి సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య ఎందుకు తగ్గిందో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధులకు హాజరుకాని డాక్టర్లకు మెమోలు జారీ చేయాలని సూచించారు. తప్పనిసరిగా తమ విధులను డాక్టర్లు చేసే విధంగా సూపరిండెంట్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్తో ఆపరేషన్లు పెరగాలని ఆయన అన్నారు. హుజురాబాద్ ఆసుపత్రిలో ఉన్న పరికరాలను వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ అర్చన, ఏవో నజీముల్లా పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య బోయిన్‌పల్లి**

వెంకట్ రావు పల్లీ సబ్ స్టేషన్ లో మెంటేనన్స్ ఉన్నందున వారి పరిధిలో గల గ్రామాలకు అనగా వెంకటరావు పల్లీ , మల్లాపూర్, మానువాడ , నర్సింగాపూర్, కొత్త పేట, కొదురుపాక, వర్ధ వెల్లి , నీలోజి పల్లి గల గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యహ్నాం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుంది.కావున వినియోగ దారులు సహకరించగలరనీ ఏ ఈ ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలియజేశారు.